INTERNATIONAL JOURNAL OF
MULTIDISCIPLINARY FUTURISTIC DEVELOPMENT

# విజయం-ద్వాదశాంశాలు

**డా.బెల్లి యాదయ్య**
తెలుగు శాఖాధ్యక్షులు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, రామన్నపేట, మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయం, తెలంగాణ రాష్ట్రం, ఇండియా

* Corresponding Author: **డా.బెల్లి యాదయ్య**

**Article Info**

**P-ISSN:** 3051-3618
**E-ISSN:** 3051-3626
**Volume:** 01
**Issue:** 02
**Received:** 10-10-2020
**Accepted:** 18-11-2020
**Published:** 25-12-2020
**Page No:** 182-183

**Abstract**
ఈ వ్యాసం విజయాన్ని యుద్ధ విజయాలకే పరిమితం చేయకుండా, ప్రపంచ పోటీతత్వం, జ్ఞాన ఆర్థిక వ్యవస్థ, ఉత్పాదకత, మేధోసంపత్తి వంటి ఆధునిక ప్రమాణాల ఆధారంగా విశ్లేషిస్తుంది. వరల్డ్ ఎకనామిక్ ఫోరం 2018 గ్లోబల్ కాంపిటిటివ్ ఇండెక్స్‌లో భారత స్థానం దేశ అభివృద్ధి సవాళ్లను ప్రతిబింబిస్తుందని వివరిస్తుంది. నాణ్యమైన సంస్థలు, విద్య, ఆరోగ్యం, మౌలిక సదుపాయాలు, సాంకేతికత, వినూత్నత, పారిశ్రామికీకరణ వంటి అంశాల్లో పురోగతి అవసరమని సూచిస్తుంది. సామాజిక అసమానతలు, పారిశుద్ధ్యం, మానవ వనరుల సమర్థ వినియోగం, దీర్ఘకాలిక అభివృద్ధి ప్రణాళికల లోపం దేశ పోటీతత్వాన్ని దెబ్బతీస్తున్నాయని పేర్కొంటుంది. పనిసంస్కృతి, దూరదృష్టి, ప్రణాళికాబద్ధ పాలన, నిరంతర సమీక్ష ద్వారానే భారతదేశం ప్రపంచస్థాయిలో అగ్రగామిగా ఎదగగలదని సందేశమిస్తుంది.

DOI: https://doi.org/10.54660/IJMFD.2020.1.2.182-183

**Keywords:** ప్రపంచ పోటీతత్వం, జ్ఞాన ఆర్థిక వ్యవస్థ, మేధోసంపత్తి, ఆర్థిక వృద్ధి

## 1. Introduction

జయాపజయాలు కేవలం రాజ్యాల మధ్య జరిగే యుద్ధాలు, సైనిక శక్తికి సంబంధించిన విషయాలని చరిత్ర పాఠ్యాంశాలు మనకు బోధించాయి.దసరా పర్వదినం రావణసేన పై రామదండు సాధించిన ఆశ్వయుజ దశమి నాటి విజయానికి గుర్తు.దాడులు ప్రతిదాడులు అస్త్ర శాస్త్రాల ప్రయోగ ప్రక్రియలో ఇరు పక్షాల బలనిరూపణగా కాక ఇవాళ గెలుపు ఓటములను నూతన దృక్పథంతో ఆలోచన చేయవలసి వుంది.వర్తమానాన్ని విజ్ఞాన యుగం (Knowledge Era)అంటున్నాం, స్వయం చలన యుగం (Age of Automation) అంటున్నాం. వరల్డ్ ఎకనమిక్ ఫోరం ప్రకటించిన Global Competitive Index లో శ్రేణి (Rank) ను బట్టి ఆయా దేశాల జయాపజయాల పై నిర్ధారణకు రావచ్చు. ఒక దేశం' పోటీ శ్రేణీకరణ'లో అధమ స్థాయిలో-ఉన్న చోటే ఉన్నా, పైకి ఎదగ లేకపోయినా, మరింత క్రిందకు దిగజారినా ఆ దేశం అపజయాన్ని మూటగట్టుకున్నట్టేనని భావించాలి.
దసరా రేపు అనగా ప్రపంచ ఆర్థిక వేదిక 2018 సంవత్సరానికి గాను 'పోటీ శ్రేణీకరణ సూచిక' ను వెల్లడించింది.దీనిలో నూటా నలభై దేశాల జాబితాలో మన దేశం యాభై ఎనిమిదోస్థానం లో ఉంది.అమెరికా సంయుక్త రాష్ట్రాలది ఒకటో స్థానం కాగా, సింగపూర్, జర్మనీ, స్విట్జర్లాండ్, జపాన్, నెదర్లాండ్స్, హాంకాంగ్, బ్రిటన్, స్వీడన్, డెన్మార్క్ లు వరుసగా పదిస్థానాలను కైవసం చేసుకున్నాయి.చైనా ఇరవై ఎనిమిదవ స్థానంలో, రష్యా నలభై మూడో స్థానంలో, దక్షిణాఫ్రికా అరవై ఏడో స్థానంలో, బ్రెజిల్ డెబ్బై రెండో స్థానంలో,మన సరిహద్దు దేశాలైన శ్రీలంక ఎనభై ఐదో స్థానంలో, బంగ్లాదేశ్ నూటా మూడో స్థానంలో, పాకిస్థాన్ నూటా ఏడో స్థానంలో ఉన్నాయి.

1971 లో రూపు దిద్దుకొని లాభాపేక్ష రహిత సంస్థగా నడుస్తున్న వరల్డ్ ఎకనమిక్ ఫోరం ఎప్పటికప్పుడు ఆర్థిక ప్రాతిపదికన ప్రపంచ దేశాల ఉత్పాదకత స్థాయిని, అభివృద్ధి గతిని శాస్త్రీయంగా విశ్లేషించి వెబ్ సైట్ లో పొందుపరుస్తుంది. తన లక్ష్యమైన ' సామాజిక ఆకృతిగా ఉన్నటువంటి వ్యాపార, రాజకీయ, విద్యా వ్యవస్థలను వాటి ప్రాంతీయ , అంతర్జాతీయ పరిస్థితిని మెరుగు పరచడం' లో భాగంగా 2000 సంవత్సరం దావోస్ సదస్సు నుండి ప్రజానేత్ర పురస్కారాలు (Public Eye Awards) కూడా అందజేస్తుంది.2011 నుండి 'జెండర్ డిబేట్' ను ప్రారంభించి ఆర్థిక రంగం లో మహిళల నిష్పత్తిని పెంచటం కోసం దృష్టి సారించింది.

2018 ప్రపంచ పోటీ శ్రేణీకరణ సూచిక ను గమనిస్తే' బ్రిక్స్' (బ్రెజిల్, రష్యా, ఇండియా, సౌతాఫ్రికా) దేశాలతో పాటు 'సార్క్' (ఆఫ్ఘనిస్థాన్, బంగ్లాదేశ్, భూటాన్, ఇండియా, నేపాల్, మాల్దీవులు, పాకిస్థాన్, శ్రీలంక) దేశాలు సైతం అత్యంత వెనుకంజలో ఉండడం ప్రత్యేకించి మన దేశానికి ఎంతో నష్టదాయకం. ప్రపంచంతో పోటీ పడలేక పోతున్నాం అంటే మనం జ్ఞాన రంగంలో స్వయం చలన రంగంలో వెనుకబడి ఆర్థికంగా ఓడి పోతున్నామనే అర్థం.ఇంకో మాటలో చెప్పాలంటే మేధో సంపదలో వీగిపోతున్నామనిచెప్పుకోవచ్చు. ఈ సందర్భంలో ప్రఖ్యాత జీవ సాంకేతిక శాస్త్రవేత్త 'క్రేగ్ వింటర్ 'చెప్పిన " Intellectual property is a key aspect for economic development " అనే మేధో సంపత్తిని గురించిన అభిభాషణ ఎంతో ఆలోచించ దగినది.ప్రవాస భారతీయుల మేధస్సు మనకు డాలర్లు తెస్తే తేవచ్చు , కానీ భారతీయ ఉత్పాదకతకు , పోటీ శ్రేణీకరణ సూచికలో మన స్థానం ఉన్నతికి చేసే మేలు తక్కువేని చెప్పక తప్పదు. ప్రపంచ పోటీ శ్రేణీకరణ సూచికలో ఆయా దేశాలు అమెరికా 85.6%, సింగపూర్ 83.5%, జర్మనీ 82.8%, స్విట్జర్లాండ్ 82.6%, జపాన్ 82.5%, నెదర్లాండ్స్ 82.4%, హాంకాంగ్ 82.3%, బ్రిటన్ 82%, స్వీడన్ 81.7%, డెన్మార్క్ 80.6% స్కోరు తో మొదటి పది స్థానాల్లో నిలువగా భారత్ 60.8% తో బాగా వెనుకబడి ఉంది.ఈ స్కోరు కోసం వరల్డ్ ఎకనమిక్ ఫోరం ఆయా దేశాలకు సంబంధించి పన్నెండు అంశాలు '

1.సంస్థలు
2.మౌలిక సదుపాయాలు
3.స్థిర స్థూల మార్కెట్ వనరు
4.మంచి వైద్యం మరియు ప్రాథమిక విద్య 5.ఉన్నత విద్య -శిక్షణ
6.మార్కెట్ వస్తు సామర్థ్యం
7.మార్కెట్ శ్రామిక సామర్థ్యం
8.మార్కెట్ ఆర్థికాభివృద్ధి
9.సాంకేతిక నియంత్రణాధికారం
10. స్థానిక మరియు అంతర్జాతీయ మార్కెట్ నిడివి
11.అధునాతన ఉత్పత్తి ప్రక్రియ
12.వినూత్నత్వా' లను ప్రాతిపదికగా తీసుకున్నది.ఈ పన్నెండు అంశాల్లో ప్రకృష్టమైన సంస్థలు మన దేశంలో చాలా తక్కువ.వీటిల్లో మనం అత్యంత వేగంగా దూసుకెళ్తే తప్ప పోటీ శ్రేణీకరణ సూచిక లో మన స్థానం మెరగవదు.ఇక్కడ మెరుగవకుండా మనం ఆర్థిక విజయాలు సాధించలేం.

భారత గణాంకాల సంస్థ- ఢిల్లీ లో టెక్సాస్ విశ్వవిద్యాలయానికి చెందిన సందర్శక పరిశోధకులు డెయిన్ కోఫి మరియు డీన్ స్పియర్స్ దేశంలో పలు ప్రాంతాల్లో పర్యటించి 'ఇండియా ఎక్కడికి వెళ్తుంది (Where India Goes) గ్రంథాన్ని ఇటీవల ప్రచురించారు.చదవులు సంస్థాపనలను కాసేపు పక్కన పెడితే Where India Goes చెపుతున్న కఠిన వాస్తవాలు ఇట్లా ఉన్నాయి.మనదేశం ఇప్పటికీ బహిరంగ మల విసర్జన (Abandoned Toilets) లోనే మగ్గుతో ఉంది.ఎక్కడ చూసినా అభివృద్ధి మోడుబారి (Stunted Development) ఉంది.కులాల అమ్మకం (The Costs of Castes)అనే దారుణమైన సాంఘిక స్థితి నుండి బయటకు రాలేకపోతున్నాం. కాస్తో కూస్తో ఆదాయం చేతికొస్తే మనం విద్య వైద్యం కోసం కాకుండా అనుత్పాదక విలాసం వస్తువుల కొనుగోలు కై ఖర్చు చేస్తాం "The Indian economy has recently experienced many years of rapid economic growth. House hold surveys show that more and more Indians are own assets such as fans ,cell phones and motorcycles" అని టెక్సాస్ అధ్యాపకులు విస్మయం వ్యక్తం చేశారు.మనం మన అత్యధిక మానవ వనరుల నుండి , మనం మన అత్యుత్తమ సహజవనరుల నుండి మనం కోసం మార్కెట్ కోసం వేటిని ఎట్లా తాయారు చేసుకోవాలి? అనే విషయం లో స్పష్టత, నిశ్చయం, విధానం లేక పోవడం , దీన్ని పరిష్కరించి సమగ్రాభివృద్ధికి దోహదం చేసే పారిశ్రామిక సంస్థలు ,విద్యా వ్యవస్థలతో పాటు అధికారం ఎన్ని చేతులు మారినా నిరంతర అభివృద్ధి ప్రణాళిక అమలులో లేక పోవడమే అన్నింటా అధోగతితో పాటు 'గ్లోబల్ కాంపిటిటివ్ ఇండెక్స్' లో మనకు ఆశాజనక స్థానం లభించక పోవడానికి కారణం.మించిపోయిందేం లేదు. ఇప్పటికైనా పాలక పక్షాలు, బలం చాలనపుడు కొప్పు కలిపే మిత్రపక్షాలు, రాజీపడి కొత్తగా కూటమితో జత కట్టే విపక్షాలు , మీడియా సంస్థలు తలుచుకుంటే అరిష్టాలు తొలగి దేశం అన్నింటా అగ్రగామిగా నిలవగలదు. కావాల్సింది తపన , దార్శనికత. వీటికి తోడు 'పెవార్ట్ సైకిల్ (Plan ప్రణాళిక -Do అమలు -Study పరిశీలన -Action పూరకం) వ్యాపార యాజమాన్య ప్రగతి సూత్రం. విజయదశమికి జమ్మి పూజ సరే, జనానికి పనిసంస్కృతి అలవరచడమనేదే అత్యావశ్యకం.

## గ్రంథసూచి


1. వరల్డ్ ఎకనామిక్ ఫోరం (World Economic Forum). (2018). గ్లోబల్ కాంపిటిటివ్‌నెస్ రిపోర్ట్ – 2018 (The Global Competitiveness Report 2018). జెనీవా, స్విట్జర్లాండ్.
2. కాఫీ, డయాన్ (Diane Coffey) & స్పియర్స్, డీన్ (Dean Spears). (2017). వేర్ ఇండియా గోస్: అబాండన్డ్ టాయిలెట్స్, స్టంటెడ్ డెవలప్‌మెంట్ అండ్ ది కాస్ట్స్ ఆఫ్ కాస్ట్స్ (Where India Goes). హార్పర్‌కాలిన్స్ ఇండియా.
3. క్రేగ్ వెంటర్ (Craig Venter). (2000). ఆర్థికాభివృద్ధికి మేధోసంపత్తి (Intellectual Property) కీలక ఆధారం అనే ప్రసంగం/వ్యాఖ్య.